www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 14, మార్చి 2025 పేజీలు: 04



## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

# మార్నింగ్ వాక్

### మార్కెట్ గోదాం ప్రమాద నిందితులెవరో తెలిసినా ఎందుకు గుర్తించరు?

### బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాలా యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 13:** ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ చేస్తున్నామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా గురువారం పెబ్బేరు పట్టణానికి విచ్చేసిన ఆయనకు డప్పు మేళాలతో స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు చేసి మార్నింగ్ వాక్ ప్రారంభించారు. సుభాష్ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి పెబ్బేరు మార్కెట్ యార్డులో ఏడాది క్రితం మిగతా 2లో..



## గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్ఐ శివను సన్మానించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

4వ పేజీలో..

## సిఎం రేవంత్, మంత్రి సీతక్క చిత్రపటాలకు

# పాలాభిషేకం..

### నిరుద్యోగులకు ఉపాధి కోసం ప్రజా ప్రభుత్వంలో రూ.6వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం

ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉపాధి కోసం రూ.6వేల కోట్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు ఒక్కో లబ్ధిదారుడికి రూ.3లక్షల చొప్పున 5లక్షల మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి అందేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అందిస్తున్న శుభ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.



4వ పేజీలో..

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్

(మొదటి పేజీ తరువాయి..)

కాలిపోయిన గోదాంను పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండును సందర్శించి ప్రయాణికులతో మాట్లాడి, తాగునీటిని పరిశీలించారు. అక్కడి నుంచి సర్వే నంబర్లు 455, 456లలో బీసీలు వేసుకున్న ప్లాట్ల రాళ్లను పట్టణానికి చెందిన ఇరువురు వ్యక్తులు తొలగిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో ఆ ప్లాట్లను ఆయన పరిశీంచి రాళ్లు పాతించారు. అనంతరం రాచాల మాట్లాడుతూ మార్కెట్ యార్డు గోదాంలు కాలిపోయి సంవత్సరం కావస్తున్నా పెబ్బేరు పోలీసులు ఎందుకు పట్టుకోవడం లేదని ప్రశ్నించారు. కాలిపోయింది ప్రభుత్వ ఆస్తి కనుక డబ్బులు రావని, ప్రైవేటు ఆస్తులైతే నేరస్థుల వద్ద, బాధితుల వద్ద రెండు వైపుల నుంచి లంచం తీసుకోవచ్చు.. దీనికైతే ఎవరూ లంచం ఇవ్వరని పెబ్బేరు ఎస్సై నిందితులను పట్టుకోవడం లేదని ఆరోపించారు.చాలా కేసుల్లో విదేశాల్లో ఉన్న నిందితులను పట్టుకుంటున్న పోలీసులు...నిందితులెవరో ప్రాథమికంగా తెలిసినా ఇంతవరకు ఎందుకు పట్టుకోవడంలేదని, నిందితులకు అండగా ఉంటున్న నాయకులు ఎవరు? ఆ నేతలెవరో తేల్చాలని డిమాండు చేశారు. దీనిపై కొత్తకోట సీఐ, వనపర్తి డీఎస్పీ, ఎస్పీలు నోరు మెదపడంలేదని, అందుకే పెబ్బేరు ఎస్సైపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవడానికే గోదాంలను కాల్చారని, ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయవద్దని కోరారు. అదేవిధంగా లంచావతారి అయిన పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డిపై విచారణ జరిపి ఆయనను సస్పెండ్ చేయాలని కోరారు. పెబ్బేరు బస్టాండులో ప్రయాణికులకు తాగడానికి గుక్కెడు మంచినీరు దొరకడం లేదని, ఆర్టీసి ఏర్పాటు చేసిన నల్లా నుంచి ఉప్పు నీరు వస్తోందని అన్నారు. అలంకార ప్రాయంగా నల్లాలు ఏర్పాటు చేశారని, మంచి నీరు వస్తున్నాయా ఉప్పు నీరు వస్తున్నాయా అని చూనేవారే లేరని ఫైర్ అయ్యారు. ఏపీ బస్సులు రాత్రి సమయాల్లో పెబ్బేరు గుండా వెళ్లకుండా బైపాస్ మీదుగా వెళ్తుండటంతో మన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి మన రాష్ట్ర రోడ్ల మీద తిరిగి ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం కావాలి కాని, ఇలా రాత్రి సమయాల్లో పెబ్బేరు, కొత్తకోట అంటేనే చీదరించుకుంటున్నారని, దీనిపై ఆర్టీసీ అధికారులు ఏపీ వాళ్లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పెబ్బేరు మున్సిపాటీలోని సర్వే నంబర్లు 455, 456లలో ప్లాట్లు కొన్న యజమానులు రాళ్లు పాతుకుంటే వాటిని పెబ్బేరుకు చెందిన నరసింహా రెడ్డి, వర్ధన్ రెడ్డి(సచివాలయంలో హొంశాఖ ఉద్యోగి) తొలగించగా వాటిని స్వయంగా యజమానులతో రాచాల యుగంధర్ గౌడ్ పాతించారు. అధికారం చేతిలో ఉందని వర్ధన్ రెడ్డి అనే వ్యక్తి మాటిమాటికి ప్లాట్ల యజమానుల జోలికి వస్తే ఊరుకునేది లేదని, అతనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, నరసింహ,బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, దేవర శివ, నాగరాజు, వెంకట్రాములు, హమాలీ సంఘం, యాదవ సంఘం, వాల్మీకి సంఘం, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అప్ ఎండ్ డౌన్ చేస్తున్న టీచర్స్‌పై చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాద్ ప్రతినిధి. (నేటి ఫోకస్‌న్యూస్/చాపల (క్రిష్ణారెడ్డి)-మార్చి 13:**

టీచర్స్ పని చేసే ప్రాంతములో ఉంటూ నిత్యం స్టూడెంట్స్ తో ఇంటర్ యాక్షన్ పెట్టుకొని పేరెంట్స్ ను స్టూడెంట్స్ ను నిత్యం మోటివేట్ చేస్తూ పిల్లలకి విద్యాబోధన చేయాలి సిన టీచర్స్ చాలా మంది దూర ప్రాంతాల నుంచి చుట్టపు చూపుగా వచ్చి పోతూ టైమ్ పాస్ చేస్తున్నారని, వారి పిల్లలను మాత్రం కార్పొరేటు పాఠశాలల్లో చదివిస్తూ చేస్తున్న ఉద్యోగానికి తీసుకుంటున్న జీతానికి న్యాయం చేయట్లేదని ఆరోపిస్తున్న మేధావులు మరియు పేరెంట్స్. నకిలీ సూటబులి టీ సర్టిఫికెట్స్ పెట్టి జీతాలు తీసుకుంటూ సర్కారుని, గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు పేరెంట్స్ అన్నారు.ఇం కొన్ని స్కూల్స్ లో ఎక్కువమంది స్టూడెంట్స్ ని రిజిస్టర్ లో చూపెడుతూ విద్యాశాఖను తప్పు దోవ పట్టిస్తున్నారని పేరెంట్స్ ఆరోపించారు.కావున జిల్లా విద్యాశాఖాదికారి దూర ప్రాంతాల నుంచి వచ్చి పోతున్న టీచర్స్ పై చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కోరినారు.

## బయ్యారం వెలుగు ఆఫీసులో హెూలీ

**మహబూబాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 13:**

గురువారం వర్కింగ్ డే అయినప్పటికీ బయ్యారం వెలుగు ఆఫీస్ లో ఐ కే పి సిబ్బంది రంగులు పూసుకొని హెూలీ ఆడి ప్రభుత్వ నిబంధనలకి నీళ్లు వదిలారణి అది చూసిన ప్రజలు ముక్కున వేలు వేసుకొని గుసగుసలాడుకున్నారు. పని దినాలలో హెూలీ చేసుకోటం ఏంటని ప్రజలు సిబ్బందిపై పిడికి పిర్యాదు చేస్తామన్నారు. క్రమశిక్షనా రాహిత్యానికి పాల్పడిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని పిడిని కోరినారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న
# సహాయక చర్యలు

**మహబూబ్‌నగర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 12:**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా



కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ-1, డీ-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ-1, డీ-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# సర్కార్ బట్టలు విప్పే కార్యక్రమం మొదలైంది

- ప్రజల తిట్లు వింటే ఈ ముఖ్యమంత్రి మంత్రులు ఆ పదవిలో ఒక్కనిమిషం కూడా ఉండరు
- ఇవి ఏవి మమ్మల్ని ఆపలేవు, ప్రజాక్షేత్రంలోమా గొంతు నొక్కలేవు
- మేం కేసీఆర్ సైనికులం: బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 13:**

తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ విధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై ఆయన తీవ్రంగా స్పందిస్తూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అసలు అంశాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ఉద్దేశపూర్వకంగా ఈ కుట్ర చేసింది" అని ఆరోపించారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాల గురించి మాట్లాడిన జగదీశ్ రెడ్డి, "నన్ను సస్పెండ్ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సరైన కారణం చెప్పలేకపోయింది. సభలో నేను మాట్లాడడం ప్రారంభించగానే, అవతలి వైపు నుంచి అరుపులు మొదలయ్యాయి. స్పీకర్‌కు పదేపదే విజ్ఞప్తి చేసినా, ఏకపక్షంగా వ్యవహరించారని" విమర్శించారు. "బీఆర్ఎస్ శాసనసభ్యులు తమ అభిప్రాయాలను మీడియా ముందు వెల్లడించకుండా అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగం. అసలు దళితుల హక్కుల గురించి నిజంగా చర్చించాలని అనుకుంటే, ఆ అంశాన్ని నిజాయితీగా తీసుకురావాలి. కానీ, ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మాపై కక్ష సాధింపుకు పాల్పడింది" అని పేర్కొన్నారు. "కేసీఆర్ నాయకత్వంలో మేము రాజకీయంగా మెరిగిపోయాం. అసలు తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులం. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గొంతును నొక్కేందుకు ప్రయత్నిస్తోంది. కానీ, మా ఉద్యమ భావజాలాన్ని అణిచివేయలేరు" అని స్పష్టం చేశారు. సభ మొదలైన నాలుగు నిమిషాల్లోనే తమను సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అజ్ఞతకు నిదర్శనం అని మండిపడ్డ జగదీశ్ రెడ్డి. "ప్రజాస్వామ్యంలో ఇలాంటి కుట్రలను మేం ఎదుర్కొంటాం. ప్రజల్లో నిజాలు బయటపెడతాం. అవసరమైతే న్యాయపరంగా కూడా పోరాడతాం" అని ప్రకటించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ పార్టీ ఎలా స్పందిస్తుందో, కాంగ్రెస్ ప్రభుత్వం తదుపరి ఏమేం చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకు డ్రాయింగ్ కల దోహద పడుతుంది








మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 13

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివదుర్గా ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా గ్రామాలలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు పిల్లలకు డ్రాయింగ్స్ పెయింటింగ్ అలాగే 2డి, 3డి క్రియేటివిటీని నేర్పించడం. పిల్లలో గల సృజనాత్మకతను పెంపొందించడానికి పలు రకాల ఆక్టివిటీస్లను, కార్యక్రమాలు ప్రథం సంస్థ వాళ్లు అవగాహన కల్పించడానికి శిక్షణ ప్రతి సంవత్సరం, కొన్ని పాఠశాలలు ఎంపిక చేసి వారికి ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రథమ్ సంస్థ జిల్లా కో–ఆర్డినేటర్ స్రవంతి, సరిత, క్రియేటివిటీ క్లబ్ కో–ఆర్డినేటర్ మల్లయ్య, షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గప్రసాద్ లు పిల్లల నైపుణ్యాన్ని చూసి, వారికి ప్రోత్సాహంగా ఉండే విధంగావిద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు.షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గ ప్రసాద్ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని అన్నారు.



# ఘనంగా రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు

**–రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, సంస్థానాదీషులు రాజాకృష్ణదేవరావు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు సంస్థానాధీశులు రాధాకృష్ణదేవరావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు భక్తులకు తాగునీరు, పులిహోర, భోజనం వసతి ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక నేత శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# దళితుల పక్షపాతి కరాటే శ్రీరామ్ కు ఘన సన్మానం

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

అహర్నిశలు దళితుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న, దళితుల పక్షపాతి కరాటే శ్రీరామ్ దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు, బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, నాచారం దళిత సంఘాల జేఏసీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కరాటే శ్రీరామ్ ను శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ సలహాదారులు నల్లా రాధాకృష్ణ, పోగుల వెంకటరమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీర ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ మార్చి 13

విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. గురువారం మండలంలోని నాంచారి మడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈవోగా భానోత్ చరణ్ కుమార్, ఎంఈఓ గా సముద్రాల సాయికుమార్, హెచ్ఎం గా బానోతు నిఖిల్ , ఉపాధ్యాయులుగా పలువురు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం నాయిని రాజేందర్ అభినందించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్వయం పరిపాల దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారాణి, విజయ్ కుమార్, సి ఆర్ పి వీణ విద్యార్థులు పాల్గొన్నారు.

**జయంతి కాలనీ పాఠశాలలో...**

మండలంలోని నాంచారి మడూరు గ్రామ జయంతి కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎంగా రేఖా కుమారి, ఎంఈఓ గా రేణుక, ఉపాధ్యాయులుగా పలువురు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమతా, రవీందర్ , యాకూబీ, సిఆర్పి వీణ, కళ్యాణి పాల్గొన్నారు.



# నాచారం బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**ప్రత్యేక పూజలు చేసిన...ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బంగారం మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేఖర్, నాయకులు మేకల ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, టేకులపల్లి రామచందర్, బొల్లు నరసింహ, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సుధాకర్ రావు సేవలు చిరస్మరణీయం



## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ - 143 జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ మార్చి 13**

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. సుధాకర్ రావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ - 143 జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమురు గొమ్ముల సుధాకర్ రావు ప్రధమ వర్ధంతి కార్యక్రమం ఆయన అభిమానుల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.

వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం ఆత్మీయ అభిమానులు చేపట్టారు

ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ - 143 జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి మాట్లాడుతూ .... చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా పనిచేసిన సుధాకర్ రావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు.పాలకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు.గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత సుధాకర్ రావు కే దక్కిందన్నారు.

తండ్రి మాజీ మంత్రి యతి రాజారావు రాజకీయ వారసుడిగా రంగంలోకి వచ్చిన సుధాకర్ రావు విలువలతో కూడిన రాజకీయాలు చేశాడని తెలిపారు. వైద్యునిగా ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడ్డాడని గుర్తు చేశారు. మంచి రాజకీయాలు కోరుకునే సమాజానికి, మంచి ఆరోగ్యం ఆశించే ప్రజా బహుళయానికి సుధాకర్ రావు లేని లోటు తీరనిదని తెలిపారు.ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. సుధాకర్ రావు అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మహమ్మద్ అమీర్, పెందోటా కిషన్ చారి,వెల్తూరి పూర్ణ,మడిపేద్ది కార్తీక్, పొన్నోజు యశ్వంత్,ఓరుగంటి సైదులు,రెడ్డబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను సన్మానించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 13**

గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ చూపించి 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను జిల్లా పోలీస్ అధికారి శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, %ఖూా% అభినందించి ప్రత్యేకంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, క్రమశిక్షణ, కఠిన సాధన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని తెలిపారు.

మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివ తన విధులను నిర్వహిస్తూ చదువుపై ఆసక్తి కనబరచి ఉన్నత ర్యాంక్ సాధించడం ఇతర పోలీస్ అధికారులకు ప్రేరణగా నిలుస్తుందని ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు నాగేశ్వర్రావు, అనిల్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రీవర్యులు సీతక్క పాలాభిషేకం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

## నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రజా ప్రభుత్వంలో 6 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం

**ములుగు నేటి ఫోకస్ న్యూస్ మార్చి 13**

గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుమన్ సూచనమేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉపాధి కోసం 6 వేల కోట్ల రూపాయలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఒక్కో లబ్ధిదారుడికి 3 లక్షల చొప్పున 5 లక్షల మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి అందేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందిస్తున్న శుభ సందర్భంగా ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రివర్యులు సీతక్క పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేసిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులుఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు క్రాంతి



మాట్లాడుతూ... నిరుద్యోగ యువత ఉపాధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం 6 వేల కోట్ల రూపాయలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి 3 లక్షల చొప్పున 5 లక్షల మంది నిరుద్యోగులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి అందేలా ఈ పథకాన్ని ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మన అభిమాన నాయకురాలు రాష్ట్ర మంత్రివర్యులు దనసరి సీతక్క ధన్యవాదాలు తెలియజేస్తూ..మార్చి 15 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తూ అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జూన్ 2 న



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు..రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం స్వయం ఉపాధి అందేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందిస్తున్నారు కావున ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ,ములుగు జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, జంపాల ప్రభాకర్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగుజ్జు వెంకన్న, సాయిబాబు,జిల్లా యూత్ కాంగ్రెస్



ఉపాధ్యక్షులు పెండేం శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోరాం రామ్మోహన్,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మాజీ ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి, చాపల ఉమాదేవి,యూత్ కాంగ్రెస్ నాయకులు రేగుల అరవింద్, గుండె రమేష్, జక్కి వికాస్ రాజ్, వడ్డేపల్లి మణి చందు, చెరుకు సురేష్, బాల్గురి శ్రీను, వెంకటేష్,కోట గణేష్,గాజుల కిరణ్,రతన్, భరత్,మురళీ,ప్రవీణ్,రాజు, శ్రీను అలాగే వారితో పాటు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,మహిళ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు ...